# మీరే కావాలి

**విశ్వనా థ రమ**


అడల్ట్స్ ఓన్లీ కథ!

ప్రకృతికీ మనిషి మ సుకీ ఎన్ని జన్మల అనుబంధముందో! ఎ ్ని తరాల సంబంధ ముందో!

పదహారు కళల పౌర్ణమి ం ద్రుడు మదిలో మధురూ హలు కలిగిస్తూంటే నైట్క్వీ గుబాళింపులు నాలో కొత్తకోర్కెలకి స్వాగతం ప కుతున్నాయి.

రాత్రి పదకొండు దాటుతోం అయినాసరే... ఆ పూలమొ క్కల మధ్యలో కూర్చుని ఆకాశ ంక తన్మయత్వంతో చూస్తూంటే ఏదో సంతృప్తి.

సాయంకాలం బీచ్ దగ్గర కూర్చుని డిలేస్తున్న కెరటాలను, ఉదయాన్నే సూర్యోదయం అందాల . తనివితీరా చూసినా ఇంకా ఏదో కావాలనే ఆరాటం.. ఏదో



అసంతృప్తి.

ఈ సంతృప్తి, అసంతృప్తుల మధ్య నేను అనుక్షణం నలిగి పోవటానికి కారణం డాక్టర్ శ్రావణ్.

మనిషిని, మన సుని ఆహ్లాదపరిచే ప్రకృతి కన్నా అతను వ్రాస్తున్న ఉత్త రాలు, ఆరాధన, అభి మానం మిళితమైన అతని సాన్నిధ్యం, నన్ను మత్తులో ముంచి మరో లోకంలోకి తీసుకు వెళుతున్నాయి.

శ్రావణ్ నాపట్ల చూపిస్తున్న చనువుకి, ప్రేమా వేశానికి ఇంతవరకు నేనేర్పరుచు కొన్న కట్టుబాట్లన్నీ రెక్క లొచ్చి ఎక్కడెక్కడికో ఎగిరిపోతాయేమోనన్న భావన నన్ను వెంటాడు తోంది.

ఆ గొంతు ఫోన్లో విని పించకపోతే ఏదో దిగులు. ఆ గొంతులో దాగిన వాత్సల్యం, ఆత్మీ యత నన్ను ఉక్కిరి బిక్కిరి చేస్తు న్నాయి.

క్షణాల్లో వెళ్ళి అతని కౌగిలిలో ఇమిడిపోవాలనే వాంఛ కలుగుతోంది.

డాక్టర్ శరత్చంద్రని పెళ్ళాడినా, మూడునెలలు మాత్రమే మా ఇద్దరిమధ్యా పున్నమి వెలుగులు వెల్లివి రిశాయి.

కేన్సర్ పరిశోధన నిమిత్తం అతడు అమెరికా వెళ్ళి మూడేళ్ళు దాటింది. ఫోన్లో పలకరిం పులు, యోగక్షేమాలు తప్ప ఇంకెలాంటి మధురిమలు అతడినుండి పొందలేదు.

వివేకంతో ఎంతలా నిగ్రహించుకుందామన్నా తృష్ణ నాగుపాములా బుసలుకొడుతూనే ఉంది. భర్తల్ని వొదిలేసిన భార్య లందరూ వాంఛల్ని ఎలా ఆపుకొంటున్నారో అర్థం కాలేదు. వయసు వెల్లువని, వరద పొంగుని ఆపడం ఎవరితరం? బీచ్ దగ్గర గంటల తరబడి ఆవేశంతో పైకెగసి పడుతున్న అలల్ని చూడ్డం, ఇంట్లో తోటముందు అర్ధరాత్రి వరకూ ప్రకృతి అందాల్ని చూస్తూ మైమరచిపో వడం.. ఇలా ఎన్నాళ్ళనిపిస్తోంది.

''త్వరలో వస్తున్నాను'' అంటూ శరత్చంద్ర ఎప్పటికప్పుడు సము దాయిస్తాడు తప్ప అమెరికా నుండి వచ్చే ఆశ కనిపించడం లేదు.

వర్షపుజల్లులో తడిసినా.. గజగజా వణికించే చలిలో గడిపినా, ఎవరిదో ఆలంబన కావాలనిపిస్తోంది. తెల్లవారుఝామున తెలివి వచ్చి బాల్కనీలో కూర్చుని దూరంగా కనిపిస్తున్న దట్టమైన పొగ మంచు చూస్తున్నప్పుడు వెచ్చ వెచ్చని అనుభూతుల కోసం శరీరం ఉవ్విళ్ళూరుతోంది.

శరత్చంద్రకి ఎంతో ప్రియమైన స్నేహితుడు శ్రావణ్. పెళ్ళి చూపులకి శరత్తో కలిసి వచ్చాడు కూడా!

ఆరునెలల క్రితం బీచ్‌లో కలిసినప్పుడు అతడి ా పెళ్ళి చేసుకోలేదని తెలిసి ఎంతగానో ఆశ్చర్యపోయాను.

''సమీరా! శరత్‌తో పెళ్ళిచూపుల కొచ్చినప్పుు మీ రూపం, మీ మనసు నన్నాకట్టుకున్నాయి. ఒంటరిగా ఉన్నప్పుడు మీరే ర్తొస్తారు. చేజారిన పుష్పం మరొకరి స్వంతమైనప్పుడు బాధపడినా ప్ర యోజనం లేదని తెలుసు.

కానీ.. ఈ మనసులో మీ రూపం ఎంతలా నా ుకుపోయిందో తెలుసా? కళ్ళు తెరచినా మూసినా మీరే! కాలం వెనక్కి వెళితే రత్‌ని బతిమాలైనాసరే మిమ్మల్ని స్వంతం చేసుకునేవాణ్ణి! ఆ అదృష్టం ఈ ఇమ్మకున్దా! చెప్పండి సమీరా! దూరమైన శరత్‌ని తలచుకొని ఒంటరి ఇ తం ఎన్నాళ్ళు గడుపుతారు? శరత్ చాలా మంచి డ్యాక్టర్. కానీ...

జీవితానికి కొంతైనా భావుకత, అనుభూతుల ంపరలు లేకపోతే ఎలా? మీరే నా ప్రాణం. నా శబ్దం. నా ప్రకాశం. నా ఆ కై. అన్నీ మీరే!..మీరు విడిగా వున్నా, నా దృష్టిలో నాతో కలిసిపోయారు'

చనువుగా నా చేయందుకొంటూ అతడన్న మ ులు నాలో మరింత మత్తుని కలిగిస్తున్నాయి. ప్రగాఢమైన నిశ్శబ్దంలో ్ని స్పర్శ తలచుకున్నప్పుడల్లా నా అణువణువునా ఏదో తియ్యదనం.

ఇంతవరకు నా ఓర్పుకి, సహనానికి, నిగ్రహానికి ంతగానో గర్వపడేదాన్ని. ఏ పురుషశక్తులూ నా నిగ్రహం మీద దెబ్బకొట్టలేు , శరత్ తప్ప పరాయి మగాళ్ళెవరూ నన్ను జయించలేరని అనుకున్నాను.

కానీ.. ఎండి బీటలువారిన భూమిమీద వర్షపు ారలు కురిసినట్లు, శ్రావణ్ సాన్నిధ్యం నాలో కొత్త వెలుగుని నింపుతోంది. నేనెందుకిలా మారా నో.. ఆ పలుకులకి ఎందుకు లొంగిపోతున్నానో నాకే అర్థం కావడం లేదు.

ప్రేమానంద తన్మయత్వంతో శ్రావణ్ బాహువుల మధ్య నలిగిపోవాలనిపిస్తోంది.

''నన్నెప్పుడు కరుణిస్తావు మీరా!'' అంటూ అతను ఫోన్ చేసినప్పుడల్లా ఓ గాలిలా దూసుకుపోయి, ఓ అలలా ఉవ్వెత్తున పైకి లేచి.. అతణ్ణి చుట్టేయాలనిపిస్తోంది. తనివితీరా అతడిలో ఐక్యమవ్వాలనిపిస్తోంది.

యస్! ఈ సందిగ్ధత ఎన్నాళ్ళు?

చేతులు కట్టుకొని అల్లరిగా చూసే ఆ కళ్ళు, నా గుండెపొరల్లో సంఘర్షణ అర్థం చేసుకొని ఆహ్వానాలు పలుకుతున్నాయని తెలుసు.

ఇంక ఉపేక్షించి లాభం లేదు. శరత్‌కీ, నాకు దూరం బాగా పెరిగిపోయింది. వయసులో ఉన్నప్పుడు మాత్రమే ఓ తోడు అందించే మధురానుభూతుల కోసం మనసు వెంపర్లాడుతుంది.

తర్వాత ఏదో వ్యాపకం మీద మనసు లగ్నమవుతుంది తప్ప 'కోరిక' మీద ధ్యాస ఉండదు. రేపే నా నిర్ణయం శ్రావణ్‌కి చెప్పాలి.

నా అంగీకారం చూసి అతడెలా స్పందిస్తాడో! 'నిజమా' అంటూ నన్ను గాల్లోకి ఎత్తేస్తాడు. ముద్దుల వర్షంలో తడిపేస్తాడు.



ఆ ఊహకే నాలో ఏదో పులకింత. నాలో ఘర్షణ తగ్గుముఖం పట్టింది. శరీరం తేలికబడింది. హుషారుగా బెడ్‌రూమ్ వైపు నడిచాను. ఎప్పుడెప్పుడు తెల్లవారుతుందా అనిపించి వాచీ చూసాను. టైమ్ పన్నెండైంది. ఇంకా కొన్ని గంటలే. గట్టిగా కళ్ళు మూసుకున్నాను.

★ ★ ★

''ఇన్నాళ్ళూ సముద్రం వేరు, కెరటం వేరు అని అందరూ అనుకుంటూంటే పిచ్చివాళ్ళని భావించేవాణ్ణి. రెండింటిలో ఒకటే నీరు. పైకి లేచిన కెరటం మళ్ళీ సముద్రంలో కలిసినప్పుడు రెండింటికి తేడా ఏముంటుంది. సముద్రం, కెరటం లాగే శరత్ జీవితంలో సమీర మమేకమైనప్పుడు ఆమెని గెలవడం ఎంతో అసాధ్యమనిపించింది. కానీ.. సముద్రం వేరు, కెరటం వేరని ఇప్పుడు తెలుసుకున్నాను. నిజంగా మిమ్మల్ని గెలవడం వల్ల ఈ ప్రపంచాన్ని గెలిచినంత సంతోషంగా ఉంది'' అంటూ నా భుజాల చుట్టూ చేతులు వేసి రెస్టారెంటుకి తీసుకు వెళ్ళసాగాడు శ్రావణ్.

రెస్టారెంటులో అతడు నా నడుం చుట్టూ చేతులు వేయడం, అప్పుడప్పుడు చేతుల్ని తీసుకొని ముద్దుపెట్టుకోవడం.. నాలో విపరీతమైన టెన్షన్‌కి గురిచేసాయి. శరత్ అందించిన మధురాను

## చాక్లెట్ బేబి

పొడుగుకాళ్ల సుందరి శిల్పాశెట్టి చెల్లెలు షమితాశెట్టి తొలిసారిగా 'పిలిస్తే పలుకుతా' చిత్రంలో నటిస్తోంది. తమిళ చిత్రం 'రాజ్యం'లో కూడా ఆమె నటిస్తోంది. అక్క కంటే పుష్టిగా ఉంటే షమితకి చాక్లెట్స్, యాపిల్ జ్యూస్ అంటే చాలా ఇష్టంట. అంతేకాదండోయ్ ఈమె మంచి వాలీబాల్ ప్లేయర్. ఇప్పటి ట్రెండ్‌ని దృష్టిలో పెట్టుకుని యూత్ సినిమాలకే తన ప్రాధాన్యత అంటున్న షమిత గట్టిదే సుమా!

-ప్రియ

భూతులు తలచుకోవడం తప్ప ఏనాడూ వేరొకరి పొందుకి ఆశ పడలేదు.

కానీ ఇప్పుడు మనసా వాచా శ్రావణ్‌కి లొంగిపోతున్నాను.

శ్రావణ్ 'మీరా' అని సంబోధించడం నాకెంతగానో నచ్చింది కూడా!

శరత్ ఆత్మీయంగా 'సమీ' అంటాడు. 'మీరా' అని పిలవడు.

''మనం హనీమూన్‌కి మలేషియా కాని, సింగపూర్ కాని వెళదాం'' శ్రావణ్ గుసగుసగా అంటూంటే సిగ్గుగా తల వొంచుకున్నాను.

ద్రాక్షరసం తాగుతూ అతడు నా అధరాల వంక కాంక్షగా చూడటం నాకేవిటోలా అనిపించింది.

నాకిష్టమైనవన్నీ అతడు కొసరి కొసరి తినిపిస్తూంటే శ్రావణ్‌ని ఎన్నుకోవడంలో మంచి పని చేసాననిపించింది.

''మీరా! ఈ రాత్రి మీరింటికి వెళ్ళొద్దు. నా అపార్ట్‌మెంట్‌కి వచ్చేయండి. సరదాగా గడుపుదాం!''

నా భుజం మీద హుషారుగా చేయి వేశాడ

తను. ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాను. నా గుండె వేగం హెచ్చింది.

నిద్రపట్టని అర్ధరాత్రులు శరత్‌కి ఫోన్ చేయడం.. నిస్పృహతో పడుకోవడం తప్ప ఎక్కడికీ వెళ్ళే అలవాటు లేదు.

కానీ.. ఇప్పుడు... నేను శ్రావణ్‌కి సొంతం కాబోతున్నాను.

నా అంగీకారం చూసి అతడెంత చనువుగా ప్రవర్తిస్తున్నాడు. రేపో, మాపో అతని అపార్ట్‌మెంట్‌లోనే నేనుండాలి.

ఎందుకో తెలీదు. పెళ్ళికాకుండా, శరత్‌కి డైవోర్స్ విషయం చెప్పకుండా శ్రావణ్‌తో 'గడపడానికి' మనసంగీకరించడం లేదు. శ్రావణ్ దగ్గరున్న సెల్ మోగింది. చిరాగ్గా మొహం పెట్టి ఏదో చెప్పి సెల్ ఆఫ్ చేసాడతను.

''ఎక్కడనుండి..?'' ఆత్రుతగా అన్నాను.

''హాస్పిటల్ నుండి. ఈ రాత్రి నా కేసులన్నీ ఇంకో డాక్టర్ని చూడమన్నాను. మరి ఫోన్ చేయవద్దని కూడా చెప్పాను''

అంతే! మనమయూరంలా నా మనసు నాట్యం చేసింది. శ్రావణ్ 'నా' కోసం ముఖ్యమైన కేసులు ఇంకొకరికి అప్పగించాడు.

అంటే.. అతని దృష్టిలో ప్రొఫెషన్ కన్నా నేనే ఎక్కువన్నమాట.

ఆ ఊహ నాలో అంతులేని ఉత్సాహాన్నిచ్చింది.

''శ్రావణ్! రేపు మనం పెళ్ళి చేసుకొన్నాక.. మిగిలిన విషయాలు ఆలోచిద్దాం. పెళ్ళయ్యాక నేను మీదగ్గరుండకపోతే మరెక్కడుంటాను!''

శ్రావణ్ ఇంకా నమ్మలేనట్లు మొహం పెట్టి ''నిజమా మీరా! రేపే మన పెళ్ళా? నిజంగా నేను చాలా అదృష్టవంతుణ్ణి'' అన్నాడు.

''రేపు ఉదయం ఆరుగంటలకి ఫోన్ చేస్తాను. రెడీగా ఉండండి'' నవ్వుతూ అతని చేయి విడిపించుకొన్నాను.

రెస్టారెంటు నుండి ఇంటికి వచ్చాక మనసంతా తేలిగ్గా అనిపించింది. ఈ పాత జీవితానికి ఈ రోజుతో వీడ్కోలు చెబుతున్నాను.

టేబిల్‌మీదున్న నవ్వులు చిందిస్తున్న శరత్ ఫోటో చూడగానే మదిలో మళ్ళీ ఏదో ఘర్షణ.

'ఛా! ఇలాంటి సెంటిమెంట్లకి లొంగకూడదు' దృఢంగా అనుకున్నాను.

అప్రయత్నంగా శరత్‌తో జరిగిన నా పెళ్ళి సంబరాలు జ్ఞాపకం వచ్చాయి.

చామనఛాయ దేహంతో ఆరడుగుల ఎత్తు కలిగిన శరత్‌లో ఆకర్షణ నన్ను ముగ్ధురాల్ని చేసి.. ఈ పెళ్ళికి ఒప్పుకున్నాను.

కానీ.. దూరం అనుబంధాన్ని కూడా ఇప్పుడు దూరం చేస్తోంది.

బీరువాలోంచి నా చీరలు, నగలు పెట్టెలో సర్దేశాను. అతని వస్తువులు ఏవీ ముట్టుకోవాలనిపించలేదు.

టైమ్ చూసాను. ఎనిమిది దాటింది. తొమ్మిది తర్వాత శరత్‌కి ఫోన్లో నా నిర్ణయం చెప్పాలని నిశ్చయించుకున్నాను. బయట వెన్నెల పిండారబోసినట్లుగా ఉంది. చివరిసారిగా ఓసారి పూలమొక్కల మధ్య గడపాలనిపించింది.

మెల్లగా అడుగులు వేసి సిమెంట్ బెంచీమీద కూర్చున్నాను.


భుజం మీద బరువైన చెయ్యి పడటంతో ఏదో గుర్పాటు.

ఇంకెవరు? శ్రావణ్ ఆ అపార్ట్‌మెంట్‌లో ఉండలేక వచ్చేసి ఉంటాడు.

చివాల్న వెనక్కి తిరిగాను. అంతే! శరీరం కంపించడం, రక్తప్రసరణ వెయ్యింతలు కావడం రెప్పపాటులో జరిగిపోయాయి.

ఎదురుగా పౌర్ణమి చంద్రుడి కన్నా నిండుగా చిరునవ్వుల ముత్యాలు జాలువారుతూ.. భర్త శరత్‌చంద్ర.

ఆనందమో.. ఉద్వేగమో.. అణువణువునా పరమానందమో తెలీదు.




అమాంతం వెళ్ళి అతను చాచిన చేతుల మధ్య ఒదిగిపోయాను.

అధరాలు, చెక్కిళ్ళు, మెడ వొంపు, బరువైన గుండెలు.. మొత్తం ముద్దులతో అతడు ఆడేసుకుంటూంటే... మత్తుగా అన్నాను.

''శరత్.. ఏమిటిది! ఇంత సడన్‌గా..''

''సడన్‌గా వచ్చి నిన్ను సర్‌ప్రయిజ్ చేద్దామని వచ్చాను సమీ!'' గోముగా అన్నాడతను.

అమృతాస్వాదనలో తన్మయత్వం పొందుతున్న నేను, ఏదో జ్ఞాపకం వచ్చినట్లు ఉలిక్కిపడ్డాను.

ఏమిటిదీ? ఇంతవరకూ శరత్ జ్ఞాపకాలు తుడిచేసుకొని.. ఈ బంధం తెంపేసుకుందామనుకున్నాను. కానీ శరత్ రాగానే నేనెందుకిలా మారిపోయాను. నాకు దుఃఖం తన్నుకొస్తోంది. జరిగినదంతా శరత్‌కి చెప్పాలి.

అతని ఎడబాటు వల్ల నాలో కలిగిన ఆలోచనలన్నీ అతని ముందుంచాలి.

ఈ 'చెడుని' కడిగేసుకుంటేనే కానీ నేను పూర్వం సమీరని కాలేను.

అతను ఏ నిర్ణయం తీసుకున్నా నేను తల వొంచక తప్పదు.

లగేజీ పనిమనిషి ఇంట్లో పెట్టింది. మేడమీద బెడ్‌రూమ్ కిటికీ దగ్గర నిల్చుని కన్నీరు ధారాపాతంగా కారుతూంటే జరిగినదంతా శరత్‌కి చెప్పాను.

''మీరు దూరంగా ఉండడం వల్లే, నాలో ఈ ఆలోచన్లు కలిగాయి. ఓ డాక్టర్‌గా కాకుండా, వయసు వేడిలో ఉన్న సగటు మనిషిగా ఆలోచించండి. మీరక్కడ ఊపిరి తీయలేనంత వర్క్‌లో నిమగ్నమయ్యారు. ఖాళీగా ఉన్న వాళ్ళ ఆలోచన్లు వక్రమార్గంలోనే ప్రయాణిస్తాయి. మీరు ఈరోజు రావడం ఆలస్యమైతే.. నా జీవితం వేరేవిధంగా ఉండేది!''

ఆ గదిలో నిశ్శబ్దం పేరుకుపోయింది.

''పోన్లే సమీ! కరెక్ట్ టైమ్‌కి వచ్చాను. ఈ ఎడబాటు వల్లే కదా! నీలో ఇన్ని ఆలోచన్లు ప్రవేశించాయి'' అంటూ అతడు నన్ను ఓదార్చలేదు.

ఒక్కసారిగా అతని మొహం గంభీరంగా మారిపోయింది. నేనింకా ఏదో చెప్పబోతూంటే ''స్టాపిట్'' అంటూ చెంప ఛెళ్ళుమనిపించాడు.

''అమెరికా ఎందుకు వెళ్ళానో తెలుసా? పసిపిల్లలకి సయితం మహమ్మారిలా వస్తున్న కేన్సర్‌కి మందు కనిపెట్టడానికి. మొగ్గలోనే రాలిపోయే పసి బ్రతుకుల్లో వసంతం నింపడానికి అహర్నిశలూ అక్కడ కష్టపడ్డాను. పెళ్ళి కాని ఎందరెందరో డాక్టర్లు సయితం తమ జీవితాలను పరిశోధనకి అంకితం చేయడం చూశాను.

అయిదు నిమిషాల కోరిక.. శరీరానికే సుఖాన్నిస్తుంది. కాలంతో పనిలేకుండా మానవతా దృక్పథంతో పనిచేస్తే మానవాళి మొత్తం బాగుపడుతుంది. భర్త ఉద్యోగరీత్యా దూరమైతే అనాథ పిల్లలకి, వృద్ధుల ఆశ్రమానికి వెళ్ళి సేవ చేయాలనే మంచి కోరిక కలగలేదా? జీవితమంటే అనుక్షణం 'ఆ' సుఖం కోసం అన్వేషించడమేనా?''

నా కాళ్ళక్రింద భూమి కదిలినట్లయింది. సిగ్గుతో, పశ్చాత్తాపంతో చితికిపోయాను. కన్నీళ్ళు కారుతూంటే అమాంతం అతన్ని చుట్టేశాను.

''మీలాంటి భర్త దొరికినందుకు గర్వపడుతున్నాను. నాకెప్పుడూ మీరే కావాలి. నన్ను క్షమించండి. ప్లీజ్!'' బాధగా అన్నాను.

తెల్లకలువల్లా శరత్ కళ్ళు విస్మయంగా నావైపు చూశాయి. కరుణ, అభిమానంతో అతని చేతులు నన్ను చుట్టేశాయి. నా అణువణువునా శరత్ రూపం విశ్వరూపంలా సాక్షాత్కరిస్తోందిప్పుడు.

☆